# SELF ASSESSMENT MODEL PAPER – IV – 2024-2025

| | | |
|---|---|---|
| **UDISE Code** | **Class** | : **6** |
| | **Subject** | : **TELUGU** |
| **Child ID** | **No.of Questions** | : **15** |
| **Child Name** | **Total Marks** | : **35** |
| | **Duration** | : **60minutes** |

**సెక్షన్ – A : బహుళైచ్ఛిక ప్రశ్నలు - ప్రతి ప్రశ్నకి 4 ఎంపికలు ఉంటాయి. మరియు ఆ ఎంపికలలో ఒక ఎంపిక మాత్రమే సరైన సమాధానం అవుతుంది.** 10 × 2 = 20

**1. కింది వాక్యాన్ని చదివి, గీత గీసిన పదానికి సరైన అర్థమును గుర్తించండి.**

మా అమ్మ నన్ను **ఆప్యాయం**గా చూసుకుంటుంది. [ ]

A) ప్రేమ B) మంచితనం C) కోరిక D) క్షేమం

**2. కింది వాక్యంను చదివి సమానార్థక పదాలను గుర్తించండి.**

సునీల్ తండ్రి గురవయ్య. వినయ్ జనకుడు రంగయ్య. [ ]

A) సునీల్, వినయ్ B) గురవయ్య,రంగయ్య C) తండ్రి,జనకుడు D) తండ్రి,రంగయ్య

**3. కింది వానిలో 'ద్విగు' సమాస పదాలను గుర్తించండి.** [ ]

A) రెండు చేతులు B) ఐదుగురు పిల్లలు C) మూడు మాసాలు D) అన్నీ సరైనవే

**4. కింది వాక్యంలో గీత గీసిన పదానికి సరైన పదవిభజనను గుర్తించండి.**

పరులకు ఉపకారం చేయడమే **పరోపకారం**. [ ]

A) పరోప + కారం B) పర + అపకారం C) పర + ఓపకారం D) పర + ఉపకారం

**5. 'రూపుమాపు' అనే పదబంధానికి విశేషార్థాన్ని గుర్తించండి.** [ ]

A) తగవుకు సిద్ధపడడం B) వదిలిపెట్టకుండా ఉండడం C) నాశనం చేయు D) సంబంధం తెంచుకోవడం

**6. కింది వానిలో 'గుణము'లను గుర్తించండి.** [ ]

A) ఆ, ఈ, ఏ B) ఏ, ఓ, అర్ C) య, వ, ర D) ఇ, ఉ, ఋ

**7. 'మహేశ' – ఈ పదంలో పూర్వ స్వరాన్ని గుర్తించండి.** [ ]

A) అ B) ఆ C) ఇ D) ఈ

**కింది గద్యాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

గంగిరెద్దాట చాలా ప్రాచీనమయిందని చెప్పుకోవచ్చు. పరమేశ్వరుడంతటివాడు తన నంది చేత ఈ ఆట ఆడించాడు. మరి మహాచక్రవర్తులు, యవన రాజులూ, రాజులూ, దేశమంతా చిత్తువత్తుగా ఉన్న రోజుల్లో ఈ ఆట మరింత దేదీప్యమానంగా ఉండేదేమో! ఎందుకనంటే, అప్పట్లో వెలువడిన పుస్తకాలు చూస్తూ ఉంటే వాటిల్లోని రాకుమారులూ, రాజకుమార్తెలూ ఈ గంగిరెద్దాటలు చూసి ఆనందించిన ఘట్టాలు కనిపిస్తాయి. ప్రారంభంలో ఇదొక వినోద క్రీడగా మొదలయినా, రానురాను గంగిరెద్దును ఆడించడం వొక వృత్తిగా మార్పు చెందింది. ఇప్పుడా వృత్తికి తిలోదకాలివ్వవలసి వచ్చిందంటున్నాడు బసవయ్య.

8. ఏ ఆట చాలా ప్రాచీనమైనదని చెప్పవచ్చు? [ ]

A) తోలుబొమ్మలాట B) తప్పెటగుండ్లు C) గంగిరెద్దాట D) కురవంజి

9. 'దేదీప్యమానం' అనే పదానికి అర్థమేమిటి? [ ]

A) చీకటి B) ప్రకాశవంతం C) అందం D) గొప్ప

10. పై గద్యంలో విశేషార్థాన్నిచ్చే పదబంధము ఏది? [ ]

A) గంగిరెద్దాట B) వినోద క్రీడ C) మహాచక్రవర్తులు D) తిలోదకాలివ్వడం

**సెక్షన్ – B : మీ జవాబు పత్రంలో ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.** **3 × 2 = 6**

11. కింది పదాలకు అర్థాలు రాసి, సొంత వాక్యాలు రాయండి.

1. **మకాం** : -----------------------------------------------------------
2. **అనుగుణం** : ---------------------------------------------------------

12. "ఎక్కడ ధర్మప్రభువులుంటే అదే మా ఊరు" అని బసవయ్య ఎందుకు అని ఉంటాడు?

13. కింది చిత్రమును గురించి నాలుగు వాక్యాలు రాయండి.



**సెక్షన్ – C**

14. **క్రింది వాక్యాలు చదివి అవి ఏ రకం వాక్యాలో గుర్తించి, జతపరచండి.** **4 × 1 = 4**

| | | |
|---|---|---|
| 1. నువ్వు పద్యం చదివావా? | అ) ఆశీరర్థకం | [ ] |
| 2. అల్లరి చేయకండి (వద్దు) | ఆ) ఆశ్చర్యార్థకం | [ ] |
| 3. అబ్బో ! పువ్వు ఎంత బాగుందో ! | ఇ) ప్రశ్నార్థకం | [ ] |
| 4. సంజన నీకు శ్రేయస్సు కలుగుగాక! | ఈ) నిషేధార్థకం | [ ] |

**సెక్షన్ – D**

**కింది ప్రశ్నకు జవాబు రాయండి. 1** **× 5 = 5**

15. మీకు నచ్చిన లేదా మీరు మెచ్చిన జానపద కళారూపాన్ని ప్రశంసిస్తూ రాయండి.